**గౌరవనీయ న్యాయమూర్తి సి.ప్రవీణ్ కుమార్**

**సివిల్ మిస్లేనియస్ అప్పీలు నెంబరు.391/2016**

**ఉత్తర్వు:**

ఐ.ఏ.నెం.457/2016సి (ఓ.యస్.నెం.48/2016) లో 12-04-2016న సికింద్రాబాదు, సిటి సివిల్ కోర్టులోని 27వ అదనపు చీఫ్ జడ్జి జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రస్తుత సి.యం.ఏ. దాఖలైంది.

2. 15-06-2015 తేదీ రద్దు పత్రం న్యాయ విరుద్ధమైనది గాను మరియు అంగీకార పత్రం ఇంకా ఆర్.పి.యఫ్ అమలులో ఉన్నంతకాలం ఒడంబడిక నిర్ణయించకుండా ప్రతివాదిని నిరోధించాల్సింది గాను, అభ్యర్దిస్తూ ప్రస్తుత ఒకటో ప్రతివాది/వాది ఓ.యస్.నెం.48/2016 దాఖలు చేశాడు. సదరు ఓ.యస్. పెండింగులో ఉండగా ఆర్బిట్రేషన్ అండ్ కన్ సిలియేషన్ యాక్ట్ (సంక్షిప్తంగా 'ది యాక్ట్')లోని సెక్షన్ 8 ప్రకారం వాది ఐ.ఏ.నెం.457/2016 దాఖలు చేస్తూ, ప్రధానంగా యాక్టులోని సెక్షన్ 8 ప్రకారం సివిల్ కోర్టుకు అధికారం లేదని వివరించాడు. సికింద్రాబాదులోని వివేకవంతుడైన సిటీ సివిల్ కోర్టు 27వ అదనపు చీఫ్ జడ్జి, ప్రతివాది, అతని ఏజంట్లు, వ్యక్తులు వాదిరోజు వారీ విధుల్లో కలగజేసుకోకుండా నిరోధిస్తూ మధ్యంతర ఇంజంక్షన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తూ కేసును 22-04-2016 తేదికి వాయిదా వేయాలని ఆదేశించారు. సదరు ఐ.ఏ.ను బలపరుస్తూ దాఖలు చేసిన అఫిడవిట్టులోని అంశాలను ఖండిస్తూ మరియు సదరు ఐ.ఏ.ను కొట్టివేయాల్సిందిగా *అభ్యర్ధిస్తూ ప్రతివాది* 26-04-2016న కౌంటర్ దాఖలు చేశాడు. కానీ సదరు ఐ.ఏ. 07-06-2016 తేదికి వాయిదా వేయబడింది.

3. అప్పీలుదారు తరపున విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది శ్రీ.యల్. రవిచందర్ వాదనలను వినిపిస్తూ ఐ.ఏ. 07-06-2016 తేదీకి వాయిదా పడిన వాస్తవం దృష్ట్యా

ఈ గౌరవనీయ న్యాయస్థానంలో ప్రస్తుత అప్పీలు దాఖలు చేయడం జరిగింది.ఈ గౌరవనీయ న్యాయస్థానం సి.యం.ఏ.యం.పి.నెం. 763/2016, 05-05-2016న విచారణకు వచ్చినపుడు ప్రతివాదిని కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ఆదేశిస్తూ, అప్పీలును మెరిట్స్ ఆధారంగా పరిష్కరించేందుకు 12-05-2016 తేదికి వాయిదా వేయబడిందన్న ఉద్దేశంతో అప్పటి వరకు మధ్యంతర ఉత్తర్వులను తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని కోర్టుకు విన్నవించాడు. అప్పీలు చేయడానికి గల ఆధారాలను ఖండింస్తూ ప్రతివాది కౌంటర్ దాఖలు చేశాడు.

4. ఇరు పక్షాలు అనేక ఆధారాలతో వాదనలను చేసినప్పటికీ ఈ కోర్టు ముందు ఉన్న కేసులోని వివరాలను బట్టి... 12-042016న కోర్టు ఉత్తర్వులు వెలువరించిన పిదప ప్రస్తుత అప్పీలుదారు ఐ.ఎలో జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాల్సిందిగా / కొట్టివేయాల్సిందిగా అభ్యర్థిస్తూ అర్జీ దాఖలు చేశాడు. కానీ, అయినప్పటికీ, కేసు 07-06-2016 తేదీకి వాయిదా వేయబడింది.

5. ప్రతివాది తరపున విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది శ్రీ.పి.వేణు గోపాల్ వాదనలు వినిపిస్తూ మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాల్సిందని కోరుతూ అర్జీ దాఖలు చేసినపుడు, అప్పీలుదారు వ్యతిరేకించబడిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఈ కోర్టులో అప్పీలు దాఖలు చేయకుండా ఉండవల్సింది.

6. ఈ వాస్తవ పరిస్థితులు మరియు అంశాల సందర్భంగా, ఒకవేళ సదరు ఐ.ఏ.ను ట్రయల్ కోర్టు గనక విచారణకు స్వీకరించే పక్షంలో ఇరు పక్షాల న్యాయవాదులు ఐ.ఏ.లో వాదనలను వినిపించడానికి సంసిద్ధతను వ్యక్తపరుస్తూ, అత్యావశ్యత ఇమిడి ఉన్నందున కేసును వచ్చేవారమే వినాల్సిందిగా ట్రయల్ కోర్టును ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేయవాల్సిందిగా అభ్యర్థించడమైనది .కేసులోని మెరిట్స్ లోకి వెళ్లకుండా ఇరు పక్షాల న్యాయవాదుల వాగ్ధానం మేరకు ప్రస్తుత సి.యం.ఏ. ను పరిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది.సికింద్రాబాదు సిటీ సివిల్ కోర్టులోని 27వ అదనపు చీఫ్ జడ్జి కోర్టులో ఇరు పార్టీలు 17-05-2016న ఐ.ఏ.నెం. 457/2016లో ముందుగా వారు తమ వాదనలను వినిపించాల్సిందిగా ఆదేశించడమైనది . సదరు

కోర్టు కేసు వాదనలను రోజు వారి విధానంలో వింటూ ఈ విషయంలో ఈ కోర్టులో 05-05-2016నా ఏమైనా పరిశీలనలు వ్యాఖ్యలు చేసివున్నట్లయతే వాటి ప్రభావానికి లోనూ కాకుండా చట్టప్రకారం కేసును పరిష్కరించవల్సిందిగా ఆదేశించడమైనది .ఈ కోర్టు సి.యం.ఏ.యం.పి.నెంబరు.763/2016లో 05-05-2016లో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను 23-05-2016 వరకు పొడిగించడమైనది. ఒకవేళ సదరు ఐ.ఏని గనుక కారణాంతరాల వల్ల 23-05-2016న గాని లేక ఆలోపు గాని పరిష్కరించని పక్షంలో,సముచిత ఉత్తర్వులు వెలువరించవల్సిందిగా కోరుతూ ఆ కోర్టునే అభ్యర్ధించే స్వేచ్ఛ ఇరు వర్గాలకు ఉంది.

ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలులో ఇతర పిటిషన్లు ఏమైనా మిగిలి ఉంటే వాటిని ముగించడమైనది .

__________________

న్యాయమూర్తి సి.ప్రవీణ్ కుమార్

తేదీ: 12.05.2016